ఇంటర్ ఫలితాల్లో 'ఆదర్శం'

- ప్రతిభ చాటిన మోడల్ కళాశాలల విద్యార్థులు
- మానుకోట జిల్లా ఫస్టియర్‌లో 17, సెకండియర్‌లో 18 స్థానాలు
- బాలుర కంటే బాలికలదే హవా

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 24 : ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు బుధవారం విడుదల కాగా జిల్లా ప్రథమ సంవత్సరంలో 17, ద్వితీయ సంవత్సరంలో 18వ స్థానాల్లో నిలిచింది. ప్రథమ సంవత్సరం జనరల్‌లో 3,329మంది రాయగా, 1,855 మంది పాసయ్యారు. ఒకేషనల్‌లో 1,231మందికిగాను 565 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో జనరల్‌లో 3,253 మందికిగాను 2,119మంది పాసయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,045 మందికిగాను 584 మంది పాసయ్యారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 55.7శాతం, ద్వితీయ సంవత్సరంలో 65.4శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా, ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో బాలుర కంటే బాలికలే అధిక శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్‌లో 1,452 మంది బాలురకు 608మంది మాత్రమే పాసై 41.8శాతం, 1,877 మంది బాలికలకు 1,247 మంది పాసై 66.4శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్‌లో బాలురు 544కు 117 మంది పాసై 21.5శాతం, బాలికలు 687 మందికి 448 మంది పాసై 65.2శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో జనరల్‌లో బాలురు 1,498కి 793 మంది పాసై 52.8శాతం, బాలికలు 1755 మందికి 1,326మంది పాసై 75శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్‌లో బాలురు 473 మందికి గాను 147 మంది పాసై 31శాతం, బాలికలు 628 మందికి 475మంది పాసై 75శాతం ఉత్తీర్ణత సాధించారు.

ఆదర్శ కళాశాల్లో మెరుగైన ఫలితాలు

తెలంగాణ ఆదర్శ కళాశాలల్లోని విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో మెరుగైన ఫలితాలు సాధించారు. మరిపెడ, తొర్రూరు, కేసముద్రం, కురవి, నర్సింహులపేట, డోర్నకల్, నెల్లికుదురు, మానుకోటలో మొత్తం ఎనిమిది ఆదర్శ కళాశాలలు ఉన్నాయి. పట్టణంలోని అనంతారం ఆదర్శ పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో బైపీసీలో మహేశ్వరి 407, ఎంపీసీలో సిద్ధార్థ 374, సీఈసీలో సాయికి 467 మార్కులు, ద్వితీయ సంవత్సరం బైపీసీలో వెన్నెలకు 973 మార్కులు, ఎంపీసీలో భవానికి 967, సీఈసీలో సరితకు 937 వచ్చాయి. మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అమరావతి, ఉపాధ్యాయులు అభినందించారు.

వెన్నెల, అనంతారం ఆదర్శ పాఠశాల

భవాని, అనంతారం ఆదర్శ పాఠశాల

ఇనుగుర్తి బాలికల గురుకులం విద్యార్థినులు

ఇనుగుర్తి: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం విద్యార్థినులు బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తాచాటారని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బి.భాగ్యం తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీలో ఎం.స్రవంతి 949, ఎం.శ్రావణి 942 మార్కులు సాధించారు. వీరిద్దరూ కవలలు కావడం విశేషం. ప్రథమ సంవత్సరంలో సీఈసీలో వీ అంజలి 478, బీ ఐశ్వర్య 442, హెచ్‌ఈసీ విభాగంలో డి.అక్షయ 432, జి.నవ్యశ్రీ 408 మార్కులు సాధించారని తెలిపారు.

ఎం స్రవంతి

ఎం శ్రావణి

నర్సింహులపేట మోడల్ స్కూల్ విద్యార్థులు

నర్సింహులపేట: మండల కేంద్రంలోని మోడల్ కళాశాలకు చెందిన 87 మంది ఫస్టియర్ విద్యార్థులు పరీక్షలు రాయగా 59 మంది, రెండో సంవత్సరంలో 70మందికి 64మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ ఆనందబాబు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో జే చరణ్ 445, బైపీసీలో బి.అరవింద్ 418 మార్కులు, సీఈసీలో కె. ఈశ్వర్ 348 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఇంటర్ రెండో సంవత్సరంలో ఎంపీసీలో బీ మేఘన 959, బీపీసీలో టీ గౌతమి 944, సీఈసీలో జీ.ప్రవీణ్ 841 మార్కులు సాధించారు. 91.4శాతం పాసైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

మేఘన

గౌతమి

ప్రవీణ్

చరణ్

గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల..

గార్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థిని టీ.శ్రీజ ఎంపీసీ ఫస్టియర్‌లో 446, వీ.సాయి బైపీసీలో 399, కే.కృతజ్ఞ ఎంపీసీలో 395, మోనాలిసా సీఈసీలో 391 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం కే.దివ్యశ్రీ ఎంపీసీలో 941, ఎన్ చందన బైపీసీలో 912, భార్గవి ఎంపీసీలో 899, ఉష శ్రీ ఎంపీసీలో 889 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 69శాతం, ప్రథమ సంవత్సరం 49శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆర్ గోవిందరావు, అధ్యాపకులు అభినందించారు.

దివ్య శ్రీ

ఎన్ చందన

టీ శ్రీజ

వీ సాయి

తొర్రూరు కళాశాల విద్యార్థుల సత్తా

తొర్రూరు: తొర్రూరులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల ఇంటర్ సెకండియర్ ఎంపీసీలో ఎస్ భారతి 969, బైపీసీలో సరస్వతి 944 మార్కులు, ఫస్టియర్ ఎంపీసీలో విద్యార్థిని టీ శ్రావణి 466, బైపీసీ విద్యార్థిని అపర్ణ 421 మార్కులు సాధించారు. జూనియర్ కళాశాల ఇంటర్ సెకండియర్ సీఈసీ విద్యార్థిని వర్షిణి 942 మార్కులు, గుర్తూరు మోడల్ స్కూల్‌కు చెందిన ఇంటర్ సెకండియర్ బైపీసీ ఆశ్రిత 966 మార్కులు సాధించారు.

భారతి

మైనార్టీ కళాశాల విద్యార్థులు..

డోర్నకల్: డోర్నకల్ మైనార్టీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ చాటారు. ప్రథమ సంవత్సరంలో ఎంఎల్‌టీలో ఎస్‌కే. జాన్‌బీ 490, ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూపులో ఇశ్రాత్ 486, ద్వితీయ సంవత్సరం ఎంఎల్‌టీలో ఎస్‌కే నేహ 965, ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఎస్‌కే సమీరా 969 మార్కులు సాధించారు. జిల్లాలో మైనార్టీ గురుకుల కళాశాల ప్రథమ స్థానంలో నిలిచింది. చిల్కోడు మోడల్ విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్.సిద్ధార్థ 962, రజినిక 951, మహేశ్ 936, బైపీసీలో నవ్య 897, రాధిక 888, తిరుమల 855, సీఈసీలో 882, సుశ్మిత 751, సంధ్య 734, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో శశిధర్ 453, నవ్య 447 స్పందన 421), బైపీసీలో స్రవంతి 381, నవ్య 372, ఇందు 372 మార్కులు సాధించారు. డోర్నకల్, రాజు తండాలోని కేజీబీవీ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించారు.

కే శశిధర్

సిద్ధార్థ

జాన్‌బీ

ఎస్‌కే సమీరా

ఈఎంఆర్ఎస్ విద్యార్థినులు..

కురవి: ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో కురవి, సీరోలు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. కురవి ఈఎంఆర్ఎస్ (సీఓఈ)లో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో సీహెచ్ హర్షిత 984, బైపీసీలో ఎం శ్రావ్య 967, ఎం.పూజిత సీఈసీలో 905 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరం ఫలితాల్లో పి.సమీర ఎంపీసీలో 465, ఎం సంగీత బైపీసీలో 432 మార్కులు, శ్రీజ సీఈసీలో 485 మార్కులు సాధించింది. సీరోలు ఈఎంఆర్ఎస్ 100శాతం రిజల్ట్ సాధించగా, ఎంపీసీలో ఎ.శిరీష 961, కె.శ్వేత 961, బైపీసీలో 977, ఎల్ గాయత్రి, కే అక్షిత 961, సీఈసీలో నిఖిత 888 సాధించారు. మోడల్ స్కూల్, కళాశాలలో రెండో సంవత్సరం 97.4 శాతం, మొదటి సంవత్సరం 94.83శాతం ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరం ఎంపీసీ కె.నిక్షిత 909, బైపీసీ మంజుల 929, సీఈసీలో ఆంజనేయులు 871 మార్కులు సాధించారు.

హర్షిత

శిరీష

నెల్లికుదురు మోడల్ కళాశాల..

నెల్లికుదురు: మండల కేంద్రంలోని మోడల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తెలిపారు. ఎంపీసీలో జెనిగల శ్రావణి 980, బి.సాహితి 976, మార్క మేఘన 972 మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపీసీలో కన్న పూజ 928, సంగారపు అక్షయ 917, సీఈసీలో శృజన్‌కుమార్ 794, భూక్య అఖిల్ 791, ఫస్టియర్ ఫలితాల్లో ఎంపీసీలో ఏ.శ్రావణ్ కుమార్ 442, పొట్టకర్ల అర్చన 440, బైపీసీలో ఎం.శ్రీనిధి 366, జీ.శ్రావణి 349, సీఈసీలో బండి జ్యోత్స్న 422, పూజారి రస్మిత 346 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఎంపీసీ, బైపీసీ ద్వితీయ సంవత్సరాల్లో 100శాతం ఫలితాలను సాధించగా, సీఈసీలో 29 మంది విద్యార్థులకు 25 మంది ఉత్తీర్ణత సాధించి 86శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఫస్టియర్‌లో ఎంపీసీలో 91శాతం, బైపీసీలో 70శాతం, సీఈసీలో 30శాతం ఫలితాలను సాధించినట్లు పేర్కొన్నారు.

జే శ్రావణి

కే పూజ

భర్త కోసం గుడి

- 2020లో కరోనాతో కన్నుమూసిన హరిబాబు
- ఆలయం నిర్మించి విగ్రహం పెట్టి పూజలు చేస్తున్న భార్య

భర్త విగ్రహాన్ని ఆవిష్కరించి పూజలు చేస్తున్న కల్యాణి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 24 : భర్త కోసం భార్య ఆలయం నిర్మించి తన ప్రేమను చాటుకున్నది. మండల పరిధిలోని సోమ్లాతండాలో మృతి చెందిన భర్త పేరిట గుడి నిర్మించి, అందులో విగ్రహం ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నది. వివరాలిలా ఉన్నాయి. తండాకు చెందిన బానోత్ హరిబాబు-కల్యాణి దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవించేవారు. ఈ క్రమంలో 2020 సంవత్సరంలో కరోనాతో హరిబాబు చనిపోయాడు. దీంతో భర్తను ఏదో రూపంలో చూసుకోవాలని కల్యాణి మనసులో బలంగా అనుకున్నది. దీనిలో భాగంగా తండా చివర ఉన్న తమ భూమిలో ఆలయాన్ని నిర్మించింది. రాజస్తాన్‌లో పాలరాతితో భర్త విగ్రహాన్ని తయారు చేయించి అందులో ప్రతిష్ఠించింది. బుధవారం ఆలయాన్ని అలంకరించి విగ్రహాన్ని ఆవిష్కరించింది. ఏటా భర్త జయంతి, వర్ధంతిని ఘనంగా నిర్వహించి అన్నదానం చేస్తానని పేర్కొన్నది. భర్త కోసం ఆలయం నిర్మించడంపై తండావాసులు కల్యాణిని అభినందిస్తున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

మతోన్మాద బీజేపీని ఓడించాలి

సీపీఐ పార్లమెంట్ ఇన్‌చార్జి శ్రీనివాసరావు, బలరాంనాయక్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 24 : మతోన్మాద బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ మానుకోట పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపించాలని సీపీఐ నాయకులను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో మోదీ ప్రభుత్వంలో నిరుపేదలకు న్యాయం జరుగలేదన్నారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ, పేదలను పట్టించుకోలేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలను పెంచి పేదల నడ్డి విరిచిందన్నారు. పదేళ్లుగా యువతకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. విజయసారథి, అజయ్, నల్లు సుధాకర్‌రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, పాండురంగాచారి, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మీ, వెంకన్న, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

తొర్రూరు, ఏప్రిల్ 24: మోదీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం ముందు 138వ మేడే కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక హక్కుల పోరాట దినం మే 1న పెద్ద ఎత్తున నిర్వహించేందుకు కార్మికవర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మికుల 8గంటల పనిని 12 గంటలుగా మార్చి సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, వేతనాలను పెంచుకునే హక్కు రద్దు చేసిన మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా కోశాధికారి సంపత్, జిల్లా నాయకులు ప్రసాద్, అర్వపల్లి వెంకన్న, లచ్చయ్య, సాయిలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలి

కేసముద్రం, ఏప్రిల్ 24: ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి, పర్యావరణాన్ని కాపాడుకోవాలని సెయింట్ జాన్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం పాఠశాలలో ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి ఓజోన్ పొర దెబ్బతినకుండా కాపాడుకోవాలన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని సూచించారు. డాక్టర్ మంగిలాల్, డాక్టర్ నిర్మల ఉపాధ్యాయులు గుగులోత్ నరేశ్, శోభన్, సంపత్, శివారెడ్డి ఉన్నారు.

అంగన్‌వాడీల్లో నాణ్యమైన పౌష్టికాహారం

చిన్నగూడూరు, ఏప్రిల్ 24: అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు సెక్టార్ సూపర్‌వైజర్ కవిత అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఈసీసీఈ (బాల్యదశ సంరక్షణ, విద్య) దినోత్సవాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లల ఆరోగ్య పరిరక్షణకు నిలయంగా అంగన్‌వాడీ కేంద్రాలు నిలుస్తున్నాయన్నారు. అంగన్‌వాడీ టీచర్లు కవిత, సర్వర్‌బీ, వరలక్ష్మి గర్భిణీలు, బాలింతలు, ఆయాలు ఉన్నారు.

లారీల్లో అధిక లోడ్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

కేసముద్రం, ఏప్రిల్ 24: కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే లారీల్లో నిబంధనలకు విరుద్ధంగా లోడింగ్ చేసి రవాణా చేస్తున్నారని ఆరోపిస్తూ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు అల్లి అశోక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 12 టైర్ల లారీలో 25 టన్నులు, 14 టైర్ల లారీలో 31 టన్నులు, 16 టైర్ల లారీలో 35టన్నులు రవాణా చేయాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా రవాణా చేస్తున్నారని తెలిపారు. రవాణా సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నందున నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. లారీ ఓనర్స్ వీరన్న, మాన్‌సింగ్ ఉన్నారు.

చెక్ పోస్ట్ వద్ద నగదు పట్టివేత

డోర్నకల్, ఏప్రిల్ 24: డోర్నకల్ ఎస్సీ, బీసీ కాలనీ చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు బుధవారం నగదు పట్టుకున్నారు. బయ్యారం మండలం ఇస్లాపురానికి చెందిన సారయ్య ఖమ్మం నుంచి వస్తున్నాడు. వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అతడి వద్ద రూ.50,500 నగదును పట్టుకున్నారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నగదును సీజ్ చేశారు. ముల్కలపల్లి చెక్‌పోస్ట్ వద్ద అందనాల పాడు గ్రామ పంచాయతీ, సీత్లా తండాకు చెందిన తేజావత్ బుచ్చాఖమ్మం నుంచి వస్తుండగా తనిఖీలో రూ.1.10 లక్షలు నగదు పట్టుబడగా, ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేశారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 24 : అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి చెందిన ఘటన మండలంలో బుధవారం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వీఎస్ లక్ష్మీపురం మాజీ సర్పంచ్ పర్కాల వెంకన్న(58) గతేడాది నుంచి వెన్నెముకకు చీము వచ్చి ఇబ్బంది పడుతున్నాడు. నెల రోజుల క్రితం హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో వైద్యులు చీము తొలగించారు. మళ్లీ మరోవైపు చీము వచ్చి నొప్పి లేస్తోందని మూడు రోజుల క్రితం చెకప్ కోసమని హైదరాబాద్ హాస్పిటల్‌కు వెళ్లారు. చికిత్సపొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ గ్రామ కాపురస్తులగు శ్రీ మహమ్మద్ ఫరీదా షాహీన్, భర్త: మహమ్మద్ సలీం, నివాసం: మహబూబాబాద్, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 6772/2021, తేది: 12-04-2021 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని శనిగపురం గ్రామ శివారు సర్వే నెం. 149, 151, 152 మింజారులే ప్లాట్ నెం. 28లోని ఖాళీస్థల విస్తీర్ణం: 120 చ.గ.లు సమము 100.33 చ.మీ.లు గల దానికి హద్దులు తూర్పు: ప్లాట్ నెం. 41, పడమర: 24 ఫీట్ల ప్రపోస్డ్ రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం. 29, దక్షిణం: ప్లాట్ నెం. 27.

తేది. 24-04-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, పెద్దతండ గుండ్రాతిమడుగు గ్రామ కాపురస్తులగు శ్రీ గుగులోతు గాంధీ బాబు, తండ్రి: నీతారాం, నివాసం: పెద్దతండ గుండ్రాతిమడుగు, మండలం కురవి, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 10546/2023, తేది: 18-08-2023 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, తాళ్ళతండా గ్రామపంచాయతీ పరిధిలోని డోర్ నెం. 3-78B (Assesment No. 1003), విస్తీర్ణం: 427.16 చ.గ.లు సమము 357.13 చ.మీ.లు గల దానికి హద్దులు తూర్పు: తంగిళ్ళపల్లి బిక్షపతి గారి గృహము, పడమర: బానోతు రమేష్ మరియు ఇతరుల స్థలము, ఉత్తరం: ప్రహ్లాదుడు రోడ్డు, దక్షిణం: 120 ఫీట్ల R&B రోడ్డు (మహబూబాబాద్ నుండి ఇల్లందు వెళ్ళు రోడ్డు).

తేది. 24-04-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

కాంగ్రెస్‌వి 420 హామీలు

- ఎవరు బరిలో ఉన్నా.. మానుకోటలో గెలుపు నాదే
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత

మణుగూరు టౌన్, ఏప్రిల్ 24 : రాష్ట్ర ప్రజలు 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మడం లేదని బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. బుధవారం మణుగూరు పట్టణంలోని హనుమాన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పినపాక నియోజకవర్గస్థాయి జనరల్‌బాడీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అలవికాని హామీలిచ్చి, ఆరుగ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్‌పార్టీ అధికారం దక్కించుకుందన్నారు. మానుకోటలో జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు ప్రజలు ముఖం చాటేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వ్యతిరేకతను అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ పుంజుకోవడం, పార్టీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మానుకోటలో ఎంత మంది బరిలో ఉన్నా గెలుపు తనదేనన్నారు. అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన తనకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఒక్కరూ పోరాట పటిమతో పనిచేయాలి
పినపాక మాజీ ఎమ్మెల్యే కాంతారావు

రాజకీయాల్లో గెలుపు, ఓటములు సర్వసాధారణమని, అధైర్యపడకుండా ప్రతిఒక్కరూ పోరాటపటిమతో పనిచేసి పార్లమెంట్ ఎన్నికల్లో సత్తాచాటాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ముక్కు నేలకు రాసినా మహబూబాబాద్(మానుకోట) ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపును ఎవ్వరూ ఆపలేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, దగా మాటలతో ప్రజలను మభ్యపెడుతుందని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీపై ప్రజలతో చర్చించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. 30వ తేదీన జరిగే బహిరంగ సభకు పినపాక నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, అశ్వాపురం జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, బీఆర్ఎస్‌పార్టీ మణుగూరు మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పీఏసీఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, సీనియర్ నాయకుడు కోలేటి భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత

కల్వర్టు గుం